డాక్టర్ అడియోడి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, కేంద్రం గనుక వెంటనే దగిన ఆర్థిక సహాయం చేయకపోతే, రాష్ట్రం తీవ్ర ఇబ్బందుల పాలౌతుందని అన్నారు. ప్రస్తుత సంవత్సరంలో ప్రకృతి వైపరీత్యాలకు రాష్ట్ర బడ్జెట్టులో అయిదవ అర్థిక కమిషన్ తీర్పునుపరించి 30 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించటం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇందులో ఉదర కోశవ్యాధి బాధితులకుండా నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అయిదు లక్షల రూపాయలు వ్యయం చేసిందని. మిగిలినది వరదలకు గురైన ప్రాంతాలలో రెండు వారాలపాటు ఉచిత రేషన్ సరఫరా చేయడానికి మాత్రం సరిపోతుందని శ్రీ అడియోడి వివరించారు.

మొత్తం నష్టం అంచనా వేయడానికి అధికారులకు కొంతకాలం పట్టుతుందని ఆయన అన్నారు. ఏమేరకు నష్టం జరిగిందో వ్యయంగా అంచనా వేయడానికి రాష్ట్రం సందర్శించవలసిందని ప్రధానిని కోరినట్టు ఆయన చెప్పారు. ఇడుక్కి ప్రాంతంలోని 20 వేల హెక్టార్లలోను మరియు నాలుగు వేల హెక్టార్లలో పంటలూ పూర్తిగా దెబ్బతిన్నదని, మరొక 45 కోట్ల రూపాయలు నష్టం వుంటుందని ఆయన తెలియజేశారు.

ఇదిగాక ఉపాధి కోల్పోయిన వేలాది మంది మత్స్య పారిశ్రామికులకు, చేపల పారిశ్రామికులకు సహాయం చేయవలసి వుందన్నారు.

డాక్టర్ అడియోడి కేంద్ర వాయుదళంతో తర్వలో సమావేశానికి నేడు ఢిల్లీ వెళుతున్నారు.

అస్సామ్ వరదలలో మృతుల సంఖ్య 74 కు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 5 — అస్సామ్‌లో ప్రమాదకరం వరదలలో నిన్న మరొకరు మరణించడంతో మృతుల సంఖ్య 74 కు పెరిగింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర, గ్రామీ, దాని ఉపనదులు పరిధి పొంగడంతో నిన్నటి నాటికి 1 40 000 మంది వరదలలో చిక్కుకుపోయారు. గోలాఘాట్ జిల్లాలో 1175 గ్రామాలు వరదకు గురయ్యాయి. ఇంతవరకు అయిదు కోట్ల రూపాయల విలువగల ఆస్తి నష్టం సంభవించినట్టు అంచనా వేస్తున్నారు.

బీహార్ లో

బీహార్‌లో నిన్న 36 గంటలపాటు ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షంవల్ల పరిస్థితి మరింత తీవ్రమై 30 కోట్ల రూపాయల విలువగల పంట దెబ్బతిన్నది. దాదాపు 10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంట నీటమునిగింది. ఉత్తర బిహార్‌లోని సర్ కామరూప్ జిల్లాలో వరద బాధితుల సహాయార్థం ఏర్పాట్లు సిద్ధంగా వుంచారు. సుమారు 50 వేల మంది రాష్ట్రంలోని సహాయక శిబిరాలలో తలదాచుకుంటున్నారు.

ఉత్తర బెంగాల్

ఉత్తరబెంగాల్‌లో వరదలకు అనుకుంటికిపైగా ప్రజలు గురైనట్టు తెలుస్తున్నది. అయిదు లక్షల రూపాయల విలువగల పంట నష్టమైనట్టు అంచనా వేస్తున్నారు.

ప్రధానికి కేరళ రాష్ట్ర కాంగ్రెసు నాయకుల విజ్ఞప్తి

కేరళ రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి శ్రీ కె. కరుణాకరన్ నాయకత్వాన ఉన్నత స్థాయి కాంగ్రెసు ప్రతినిధి వర్గం నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుని, రాష్ట్రంలో సహాయక కార్యక్రమాలకు తక్షణం మూడు కోటి రూపాయలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

రెండు గ్రూపుల సంఘర్షణలో నల్గురి మృతి

దర్భంగా, ఆగస్టు 5— వరదనీటి వెళ్ళగొట్టడానికి దర్భంగా జిల్లాలోని బహుగ్రామంపట్ల ఒక కరకట్టకు గండిపెట్టే విషయంలో రెండు గ్రూపులకు చెందిన వారి మధ్య మొన్న జరిగిన సంఘర్షణలో నలుగురు మరణించారు.

ఒరిస్సాలో వర్షాభావం

భువనేశ్వర్, ఆగస్టు 5— ఒరిస్సాలోని మొత్తం పదిహేడు జిల్లాలలో గత రెండు నెలలుగా వర్షాలు పడకపోవడంవల్ల కొద్ది పాటి హెచ్చుతగ్గులతో వర్షాభావం ఏర్పడినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

పాట్నా, ఆగస్టు 5— బీహార్ లోని ఉత్తర జిల్లాలకు వరదలవల్ల 27 72 లక్షల మందికి దెబ్బతగిలింది సుమారు 4 70 లక్షల ఎకరాలలో 39 కోట్ల రూపాయల విలువగల పంట దెబ్బతిన్నట్టు అధికారులు చెప్పారు.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5— రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలపై పరిమితి తొలగించే ప్రతిపాదన లేదని న్యాయ శాఖ మంత్రి శ్రీ పి. వి. కేశవదేవ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

కాలెక్స్ కంపెనీ స్వాధీనం

కాలెక్స్ పెట్రోల్ కంపెనీ స్వాధీనం చేసుకునే విషయమై పంచ్రతింపులు ప్రారంభించాలని ప్రభుత్వం తలపెట్టినట్టు పెట్రోలియం, రసాయనాల శాఖ సహాయ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ చెప్పారు.

సబ్సిడీ ధరల హెచ్చింపు విషయమై పరిశీలన

సబ్సిడీ ధరలు హెచ్చించాలన్న ఉత్పత్తిదారుల కోర్కెను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మరొక ప్రశ్నకు శ్రీ షానవాజ్ ఖాన్ సమాధానం చెప్పారు.

అక్రమ వ్యాపార పద్ధతులు

ఈ సంవత్సరం జనవరినుంచి జూన్ వరకు తొమ్మిది కేసులను గుర్తించినట్టు, అక్రమ వ్యాపార పద్ధతుల నిరోధక సంఘం పరిశీలనకు పంపినట్టు న్యాయశాఖ, కంపెనీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ వేదవ్యాస్ నేడు చెప్పారు.

పేదలకు న్యాయ సహాయంపై త్వరలో నిర్ణయం

పేదలకు న్యాయ సహాయం లభించజేసే విషయమై కమిటీ నియమించిన సంఘం సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వాలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు పంపడం జరిగిందని, వాటి వ్యాఖ్యలు వచ్చిన అనంతరం నిర్ణయం గైకొనడం జరుగుతుందని న్యాయ శాఖ సహాయ మంత్రి శ్రీ బిరేంద్రసింగ్ చౌధరి చెప్పారు.

ఇండేన్ గ్యాస్ పంపిణీ

ఇండేన్ గ్యాస్‌కు సహజ అన్ని ఉత్పత్తులకు కావలసివున్న పంపిణీదారులు, డీలర్లు వ్యవస్థను సమీక్షించి సహేతుకమైన సంఖ్యలో వారి అండదండ చూడవలసిందిగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను కోరినట్టు పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ చెప్పారు.

ఇండేన్ గ్యాస్ పంపిణీ కొద్దిమంది చేతుల్లో వున్నదని ఆరోపణను అయన ఖండించారు. అయితే కొన్ని ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో కాలదాటిన వున్న డీలర్లు వున్నారని, అట్టి ప్రాంతాలలో కొత్త డీలర్లను నియమించవలసిందిగా అయన తెలియజేశారు.

జాతీయ అకాడమీలపై అదుపుకు బిల్లు

జాతీయ అకాడమీలకు తగిన ఆదేశాలు జారీచేసే అధికారాన్ని లభించజేసే బిల్లును పార్లమెంటులో త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు లోకసభలో చెప్పారు. పరిపాలన కమిటి సిఫారసులను అకాడమీల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని. అయితే వాటికి అదేశాలు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదని మంత్రి చెప్పారు.

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

భారత స్వాతంత్ర్య సమర చరిత్రను పాఠశాలలు, కళాశాలల స్థాయిలో విడిగా చేర్చాలని భారత జాతీయ విద్యార్థి సంఘం కోరింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో విద్యా శాఖ ఉప మంత్రి శ్రీ డి.ఎం. యాదవ్ నేడు లోకసభలో చెప్పారు.

కోరులలో 74399 అపరిష్కృత కేసులు

దేశంలో 17 హైకోర్టులలో 1973 డిసెంబరు 31 నాటికి 74394 సివిల్, క్రిమినల్ కేసులు అపరిష్కృతంగా వున్నాయని న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు రాజ్యసభలో చెప్పారు. అలహాబాద్ హైకోర్టుముందు అత్యధిక సంఖ్యలో 25304 కేసులువున్నాయి.

పాక్ మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ

క్వెట్టా, ఆగస్టు 5— పాకిస్తాన్ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని వంక బంధించినట్టు పాకిస్తాన్ ప్రధాని జుల్ఫీ, ఎ. భుట్టో నిన్న పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

జాతీయ అసెంబ్లీ సభ్యుడియ తెగ వారిని గురించి నిర్ణయించిన తరువాత మంత్రివర్గంలో మార్పులు సంభవమని అంటున్నారు.



విజయవాడలోని దక్షిణ మధ్య రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆడిటోరియంలో కొత్తగా నిర్మించిన బాల్కనీ దృశ్యం

సంగ్రహ వార్తలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5— 1974-75 వరికి రంగంలో నుమదాను పెట్రోలు శుద్ధి కర్మాగారం 6 25 కోట్ల రూపాయలలాభాన్ని సంపాదించింది. ఈ కర్మాగారాన్ని 1969లో ప్రారంభించారు.

బంగారం, వెండి ధరలు

బొంబాయి, ఆగస్టు 5— బొంబాయి మార్కెటులో బంగారం, వెండి ధరలు నిన్న కొద్దిగా పెరిగాయి. స్టాండర్డ్ బంగారం నిన్న 548 రూపాయలకు విక్రయింపబడగా నేడు 1122 రూపాయలు వుంది.

బందిపోటు దొంగ అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 5 — ఉత్తరప్రదేశ్‌కు చెందిన బందిపోటు దొంగ నేడు నిన్న ఢిల్లీ పోలీసులు సీలంపూర్ వద్ద అరెస్టు చేశారు.

మీరట్, బులంద్‌షహర్ జిల్లాలో బందిపోటు ముఠాలకు నేరు నాయకుడు. 12 హత్యలతోను, 9 బందిపోటు దొంగతనాలతోను సంబంధం వుంది.

కలకత్తా విశ్వవిద్యాలయం తరగతుల రద్దు

కలకత్తా ఆగస్టు 5— కాంగ్రెసుకు చెందిన ఛాత్ర పరిషత్‌లో రెండు వర్గాల మధ్య తగాదాలతో ఉద్రిక్తత పెరగడం వలన కలకత్తా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ భవనంలో తరగతులను వచ్చే సోమవారం వరకు రద్దుచేశారు.

హరిజనులకు, సవర్ణ హిందువులకు తగాదా

అహమ్మదాబాద్, ఆగస్టు 5—ఇక్కడికి సమీపంలోని తిలాడ్ గ్రామంలో హరిజనులకు, సవర్ణ హిందువులకు సంఘర్షణ జరిగింది. పోలీసులు వచ్చి పరిస్థితి అదుపులోకి తెచ్చారు.

అమెరికన్ కంపెనీ ఉపాధ్యక్షునికి బెయిల్

న్యూఢిల్లీ, ఆగస్టు 5 — అదాయం పన్ను ఎగవేత నేరంపై అరెస్టు చేసిన విన్సింగ్ బౌస్ (ఇండియా) కార్పొరేషన్ (అమెరికా) లిమిటెడ్‌కు చెందిన ఉపాధ్యక్షుడు జాన్ బ్రాబాటన్‌కు బెయిల్ మంజూరు చేశారు.

మేజర్ జనరల్ ఎస్. ఎస్. మైత్రాకు స్వీడిష్ బహుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 5—ఇండియన్ రెడ్ క్రాస్‌కు చెందిన మేజర్ జనరల్ ఎస్. ఎస్. మైత్రాకు స్వీడన్ రాజు, స్వీడిష్ రెడ్‌క్రాస్ గౌరవ పోషకుడు పెండి పతకం బహూకరించారు. ప్రతిభావంతులైన సేవకు ఈ పతకం ఇస్తారు.

ఈజిప్టు, లిబియాలమధ్య ప్రయాణికులపై ఆంక్షలు

కయిరో, ఆగస్టు 5— ఈజిప్టు, లిబియాల మధ్య సంబంధాలు దెబ్బతినటాన్ని దృష్టిలో ఉంచుకుని ఈజిప్టు పౌరులు లిబియాలోకి వెళ్ళడంపై ఆంక్షలను విధించారు.

ఉత్తర వియత్నాం నిరసన

హనోయి, ఆగస్టు 5— వియత్నాం అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌లోని ఇండోనేషియా, ఇరాన్‌ల ప్రతినిధులు ఏకపక్షంగా వ్యవహరించడంపై ఉత్తర వియత్నాం నిరసన తెలిపింది.

టాయ్ గ్రామంలో దర్యాప్తు జరపడంపై ఈ నిరసన తెలిపారు.

రష్యన్ భాషలోకి ఇంగ్లీషు పదాలు

మాస్కో, ఆగస్టు 5— రష్యన్ భాషలోకి ఇటీవల పెక్కు ఇంగ్లీషు పదాలు వచ్చాయి.

ఇటీవల "ఇంపీచ్‌మెంట్" పదం వచ్చింది. ప్రెసిడెంట్ నిక్సన్ అభిశంసనపై ఈ పదం వాడారు. ప్రావ్దా, టాస్ వార్తా సంస్థలు ఈ పదాన్ని వాడాయి.

హిరోషిమాలో అణ్వస్త్ర దాడిలో క్షతగాత్రులు

టోక్యో, ఆగస్టు 5— హిరోషిమాలో అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలో అణుబాంబును ప్రయోగించినప్పుడు క్షతగాత్రులయి ఆసుపత్రిలో వుంటున్నవారిలో 38 మంది ఈ సంవత్సరం తొలి అర్ధభాగంలో మరణించారు.

క్షతగాత్రులలో 25 శాతం కాన్సర్ వ్యాధి పీడితులు.

మరికొన్ని విదేశాలకు విమాన సర్వీసు

ఎయిర్ ఇండియా సంకల్పం

బొంబాయి, ఆగస్టు 5— సిప్ పద్ధతిని అమోదించిన 22 మంది పైలట్లతో మరి కొన్ని అంతర్జాతీయ విమాన సర్వీసులను నిర్వహించాలని ఎయిర్ ఇండియా సంకల్పించింది.

కొత్తగా విమాన సర్వీసులు టైమింగ్సును రూపొందిస్తున్నారు.

ఇటీవలి ఆదేశం లంచనానికు బోయింగ్ 747 విమానం వచ్చారు. రేపు ఉదయం కూడా మరొక బోయింగ్ సర్వీసు లండన్‌కు వుంటుంది.

ఇండియా, పాకిస్తాన్‌ల సంప్రతింపులు

భుట్టోపై ఖరిపై సింగపూర్‌లో శ్రీ స్వరణ్‌సింగ్ వివరణ

సింగపూర్, ఆగస్టు 5— పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఇండియాతో సంప్రతింపులు జరిపి తిరిగి వచ్చేందుకు సిద్ధంగావున్నట్లు పాకిస్తాన్ మంత్రి తాజాగా వచ్చిన వార్తలు మీడియా వెల్లడించిన్నట్టు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఈ సరిహద్దుల ఆధారంగా రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరగాలని ఆయన నిన్న వ్యాఖ్యానించారు. శ్రీ స్వరణ్‌సింగ్ ఏడు గంటలపాటు ఎయిర్‌పోర్టులో మూడు కొలంబో విమానాలు ఎక్కుతాడు.

సంఘ సేవకు మగసేసే అవార్డు

మనిలా, ఆగస్టు 5— సామాజిక సేవా కార్యక్రమాలకుగాను 1974 రామన్ మగసేసే అవార్డు ఆదివారం 81 సంవత్సరాల ఆసియా మహిళ కుమారి పునామి ఇకేకాకాకు ఇచ్చారు.

యుద్ధాన్ని అంతం, జాతీయ సమైక్యతను కాపాడటం చేయాలంటే ఆమె కొనసాగించిన సేవలు వహించినందుకు ఈ పురస్కారం ఇచ్చారు.

రాష్ట్రపతి ఎన్నిక నిర్వహణ వివాదం

ఢిల్లీ హైకోర్టుచే సంజాయిషీ నోటీసుల జారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 5— రాష్ట్రపతి ఎన్నిక నిర్వహణ వివాదం సందర్భంలో ఇండియా ప్రభుత్వానికి, చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌కు, రిటర్నింగ్ అధికారికు నోటీసులు సంజాయిషీ నేడు ఢిల్లీ హైకోర్టు జారీ చేసింది.

ఆగస్టు 17వ తేదీన జరగవున్న రాష్ట్రపతి ఎన్నికల బ్యాలెట్ పత్రాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఎందుకు విచారణకు తీసికోవకూడదో సంజాయిషీ తెలపవలసిందిగా ఈ నోటీసులలో కోరారని హైకోర్టు విన్నవించింది.

కోయంబత్తూరు, ఆగస్టు 5— కోయంబత్తూరు నగరంలోను, పింగనల్లూరు మునిసిపాలిటీ ప్రాంతంలోను మొన్న అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మెపాటు పోలీసుతుపాకులు 30 సెక్షన్ కింద ఉపసంహరించారు.

రిజర్వు బ్యాంకి ఆంక్షలవల్ల అప్పులు తగ్గుదల

బొంబాయి, ఆగస్టు 5— పరిపక్వత కలిగిన రిజర్వు బ్యాంకి ఇటీవల విధించిన ఆంక్షల వలన బ్యాంకింగ్ రంగంలో అప్పులే తగ్గినట్టు కన్పిస్తున్నది.

జూలై 26 వ తేదీతో అంతమైన వారానికి నేడు రిజర్వు బ్యాంకి విడుదలచేసిన సమాచారాన్ని బట్టి ఇది తెలుస్తున్నది.

రిజర్వు బ్యాంకి విధులపై ఆధారపడిన బ్యాంకులు తగ్గించుకున్నాయి. ఆ ఒక్క వారంలో బ్యాంకి రేటు పెంచడంవల్ల 106 కోట్ల రూపాయల వరకు తగ్గించుకున్నాయి.

రిజర్వు బ్యాంకినుంచి షెడ్యూల్డు బ్యాంకులు తీసుకునే అప్పులు 96 కోట్ల రూపాయలు తగ్గిపోయాయి.

మొత్తం బ్యాంకి అప్పు 18 కోట్ల రూపాయలు తగ్గింది. అదనపు నేకరణ విషయంలో 34 కోట్ల రూపాయలు తగ్గినప్పటికీ, అవారంలో ఇరవై రంగాలకు మొత్తం అప్పు 16 కోట్ల రూపాయల వరకు పెరిగింది.

బ్యాంకింగ్ రంగంలో డిపాజిట్ల పెరుగుదల కొనసాగుతూనే వుంది. ప్రస్తుత తరుణంలో మొదటి మూడు నెలలో డిపాజిట్లు 577 కోట్ల రూపాయలు పెరిగాయి. (ఆగస్టు 26 నుంచి జూలై 26 వరకు) గత సంవత్సరం ఇదేకాలంలో 530 కోట్ల రూపాయలు పెరిగింది. ఒక్క జూలై నెలలోనే డిపాజిట్లు 281 కోట్ల రూపాయలు పెరిగాయి.

రిజర్వు బ్యాంకిలోని షెడ్యూల్డు బ్యాంకుల నగదు నిల్వలు కూడా 10 కోట్ల రూపాయలు పెరిగాయి

శ్రీ జయప్రకాశ్ ఉద్యమం

న్యూఢిల్లీ, ఆగస్టు 5— ఇవాళ ఢిల్లీ హిందూ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్లు, రీడర్లు, లెక్చరర్లతోపాటు 40 మంది అధ్యాపకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యాసంస్థలను ఉద్యమం నుంచి మినహాయించాలని, ఉద్యమ కార్యకర్తల రిజిస్టర్ చేయాలని శ్రీ గిరికోరారు. మానవుడికి మానవుడికి మధ్య వివక్ష చూపించేవారిని ఉద్యమం ప్రకారం తగిన విధంగా శిక్షించాలన్నారు

అదనపు 81 సంవత్సరాల ఆసియా మహిళ కుమారి పునామి ఇకేకాకాకు ఇచ్చారు.

యుద్ధాన్ని అంతం, జాతీయ సమైక్యతను కాపాడటం చేయాలంటే ఆమె కొనసాగించిన సేవలు వహించినందుకు ఈ పురస్కారం ఇచ్చారు.

అహింసా ఉద్యమాన్ని అంటిపెట్టుకొని, బీహార్ విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యా కార్యకలాపాలకు స్వస్తి పలికి ప్రదర్శనం వల్ల వారు తమ ఎకటనలో అందోళన ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు

నెం. 8/74 75

టెండరు నోటీసు

క్రింద తెలియపరచబడిన పనులకు సీలువేసిన టెండర్లు జి. ఎం. ఎస్. నెం 1077 పి. డబ్ల్యు. డి. తేది 10-7-67 ప్రకారం కొత్త నిబంధనల క్రింద రిజిస్టరు అయిన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల మంచి పేరుగల ప్రసిద్ధి చెందిన సంస్థల యందు పనిచేస్తున్న ఇంజినీర్, డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్, లాలాపేట్ లాలాగూడా పోస్టు, హైదరాబాద్-40 వారిచే తీసుకోబడును.

క్రమ సంఖ్య	పనియొక్క పేరు	అంచనా విలువ	బయానా డిపాజిట్	టెండరు ఫారము యొక్క వెల	కాంట్రాక్టు రకము	పనిని పూర్తి చేయవలసిన కాలము	టెండరు అమ్మే చివరి తేదీ	టెండరు తెరవబడు తేదీ	టెండరు అంగీకరించిన తేదీ
1	కోఠీ పశువైద్యశాలలోని కొత్త డిస్పెన్సరీ బిల్డింగ్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ బిల్డింగ్, ఇనరేటర్ బిల్డింగ్, ఎలక్ట్రిక్ కాంపౌండ్ వాల్ నిర్మించుట మరియు కార్బన్ వైర్ వెయ్యుట	రు. 3.65 లక్షలు	రు. 9125/-	L. S	క్లాసు III & అంతకు	6 నెలలు	30-9-90	31-8-74 తేది సా॥ గం. 3.00 వరకు	31-8-74 తేది సా॥ గం. 3-30 తేదీ

2. టెండరు డాక్యుమెంట్లు నిర్ణయించిన ప్రకారం రిజిస్టరు అయిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ యొక్క కాపీతోనూ దరఖాస్తు యీ దిగువ సంతకముదారుని కార్యాలయమునకు 24-8-74 తేదీలోపల లేదా అంతకుముందు చేరాలి. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ దాఖలు చేయకున్నచో టెండరు డాక్యుమెంట్లు నిర్లక్ష్యం చేయబడును. టెండరు షెడ్యూల్సు దగువ సంతకముదారుని కార్యాలయమునందు 16-8-74 నుంచి 26-8-74 వరకు కార్యాలయము పనిచేయు వేళలలో అమ్మకమునకు లభించును. టెండరు షెడ్యూల్సు 20-8-74 తేదీవరకు పోస్టులో పంపబడును. అందుకుగాను ప్రతి సెట్టుకు పోస్టేజి ఖర్చుల నిమిత్తం రు.3/- అదనంగా చెల్లించాలి పోస్టుద్వారా పంపబడు షెడ్యూలు తెరవకలో అదే అంకయునకు యీ డిపార్టుమెంటు ఎటి బాధ్యత వహించదు.

3. పని పేర్కొన్న టెండరు షెడ్యూల్ మరియు ప్రైజరీ పర్మిట్ ఇవ్వబడినది. టెండరు పేపర్లు డిపార్టుమెంటు హైదరాబాద్-500040 వారి పేర "U Remittance, P W D 1-1 Other remittances etc.," హెడ్ ఆఫ్ అక్కౌంటుకు డిమాండు చేసి అందుకునుట కొంచెం ఒరిజినల్ చలాను చెందిన షెడ్యూల్సు కొనుక్కొని పెట్టుకొని దరఖాస్తుతో పంపవలయును. టెండరు షెడ్యూల్సు అరిదు ఎటి ఎస్టిమేటులో సు బాసు ఇవ్వబడదు.

4. పైన తెలియచ్చబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ దిగువ పేర్కొనిన హెడ్ ఆఫ్ అక్కౌంటుకు ప్రైజరీలోగాని లేదా బ్యాంకులో గాని డిపాజిట్ చేసి ఒరిజినల్ చలాను టెండరుతోపాటు జతపరచి పంపాలి. సగము లేక చెక్కు అంగీకరించబడదు.

Major Head "To Deposits and advances, Part II advance not bearing interest other deposits on account of departmental and judicial deposits Civil deposits Revenue deposits. Earnest Money deposits of contractor in favour of Executive Engineer, Dairy Development Department, Hyderabad-500040 for the work as above".

5. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటువారు రిజర్వు చేసుకొనియున్నారు.

6. డిపార్టుమెంటువారి నిర్ణయమరియుండి నిర్ణీత పారమునందున్న టెండరు మాత్రమే దాఖలుచేయాలి. మరియు టెండరు పేలువేసిన కవరులో పెట్టి కవరుపై "టెండరు" అని వ్రాయాలి.

7. టెండర్లు తీసుకొను తేదీ ఒకవేళ అనివార్యమైన సెలవు దినము అయితే, టెండర్లు ఆ తర్వాత రోజు మ॥ గం. 3.00 వరకు తీసుకోబడి తిరిగి మ॥ గం. 3.30 లకు తెరవబడును.

హైదరాబాద్
27-7-74

కె. రామకృష్ణారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్.

ఖమ్మంజిల్లాలో తీవ్ర దుర్భిక్షం

సహాయ కార్యక్రమాలకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 5 — బూర్గంపాడు తాలూకా అంతటా దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఈ సంవత్సరం ఇంతవరకు వర్షం పడలేదని మంత్రి అచ్చి జీడు శ్రీ అక్కం సీతారామయ్య ముఖ్యమంత్రికి తెలియజేశారు.

మంత్రి ప్రాంతంలో ఐదు సంవత్సరాలలో మాత్రం నాలుగు సార్లు, అంటే ఎండిపోతున్నాయని ఆయన ముఖ్యమంత్రికి వివరించారు. తాలూకాలో పిర్కాలు చెరువు, తుమ్మల చెరువు, ఇంకా ఇతర చెరువులు వేటిలోను నీరు లేదని, అందువల్ల వేసవి ఎకరాలలో నాట్లు పడలేదని ఆయన తెలియజేశారు.

తాలూకాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించి, సహాయ కార్యక్రమాలు చేపట్టాలని, గోతి దుకాణాలు ప్రారంభించి నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలకు ఖర్చు ఎంత అవుతుందో అంచనా వేసి ప్రభుత్వం నెలా ఇంతకు ఇంత అని ఇవ్వవలసిన అవసరం ఉందని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ భూమి సాగుకు భూస్వామి అడ్డంకులు

ప్రభుత్వానికి నిజామాబాద్ జిల్లా నెల్లూరు గ్రామస్తుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5 — రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై అటవీ ఉద్యోగి గ్రామానికి చెందిన భూస్వామి ఒకరు ప్రభుత్వం తనకు కేటాయించిన భూమి సాగు చేసుకోకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని నిజామాబాద్ జిల్లా నెల్లూరు గ్రామస్థులు విద్యుత్తు శాఖ మంత్రి శ్రీ డి. రాజారామ్‌కు విన్నవించారు. బోధంపాడు ప్రాజెక్టు క్రింద భూములు మునిగిపోవడం వల్ల వారికి ఈ భూములు ప్రభుత్వం కేటాయించింది.

అర్హులు తాలూకా ఉపూర్ గ్రామంలో రాజరాజేశ్వరీనగరి పేరుతో కొత్త కాలనీ ఏర్పాటుచేసి నెల్లూరు గ్రామస్థులకు ప్రభుత్వం పునరావాసం కల్పించింది. ఈ కాలనీకి గత ఏప్రిల్ నెలలో మంత్రి శ్రీ రాజారామ్ ప్రారంభోత్సవం చేశారు.

పాగుకు వారికి కొంత ప్రదేశం భూమి కూడా కేటాయించారు కాని, ఉపూర్ గ్రామ భూస్వామి ఆ భూములు వారు సాగు చేసుకోడానికి అనుమతించడం లేదు.

భూస్వామిపైన, రెవిన్యూ అధికారులపైన ఫిర్యాదు చేస్తూ ఆ గ్రామస్థులు శ్రీ రాజారామ్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు.

తురువోలులో రైతు సభ

తురువోలు, ఆగస్టు 5 — విశాఖపట్నం జిల్లా చోడవరం తాలూకా తురువోలు జనవరి 18వ ఇటీవల ప్రెసిడెంటు శ్రీ దూమిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన ఉరువోలులో జరిగిన సభ.

వక్తలు శ్రీ అయితారి కామేశ్వరరావు, మిరపకాయల రామనాయుడు, ముదుపు జంగినాయుడు ప్రభృతులు సభలో ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ రెడ్డి సత్యనారాయణ వివేదికను సమర్పించారు.

కోరాం, రైవాడ రిజర్వాయర్లకు తక్షణమే నీళ్ళివ్వవలసినవి. ఉరువులపాలెం ప్రధానమైన సర్కిల్ వెంకటనీ మండల పుండురింతపలెం. తాలూకాలో వెంటనే కరవు సహాయ ప్రారంభిస్తూ ప్రతి గ్రామంలో చౌకడిపోలు తెరవవలసినవని ప్రభుత్వాన్ని కోరుతూ వీరు తీర్మానించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ కార్యాలయం

హైదరాబాదు, ఆగస్టు 5 — ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ కార్యాలయాన్ని బంజారా హిల్స్‌లోని రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ పరిశోధనా సంస్థకు మార్చారు.

తంతి-తపాల శాఖ

హైదరాబాదు నగర టెలిఫోన్ విభాగానికి ఎలక్ట్రికల్, ఆటోమేటిక్ (సిస్టర్) టైప్ హౌస్ట్ ఎస్టాబ్లిషుమెంట్ మరియు ఇన్‌స్టాల్ చేయుట రకం పెండింగు ఎగిమ్యూటివ్ ఇంజనీర్, సి&టి ఎలక్ట్రికల్ డివిజన్, మద్రాసు వారిచే 1-8-1974 తేదీవరకు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 31 800/-. కనీందరినకు మరియు పెండింగు వాయిదాలకు రు. 5.20 లు వసూలుగాని లేదా మినహాయింపు ద్వారాగాని చెల్లించి, ఎస్టిమేటు మెంటు పత్రికెటు మరియు అమలులోవున్న ఇన్ కమిటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెటు దాఖలుచేసి పైవారి కార్యాలయము నందు/ పనిచేయు ఇంజనీర్, సి&టి ఎలక్ట్రికల్ డివిజన్, హైదరాబాద్ వారి కార్యాలయమునుండి 16-8-1974 తేదీలోగా పొందవచ్చును. వివరములకు 7-8-1974 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును. davp 710 (355 /74

వర్గీకృత ప్రకటనలు

సవరణ

9-8-74న నవభారతి కాలేజి ప్రారంభంలో అతిథి జరుగు శ్రీ సి. పార్థసారథి, దేవాదాయశాఖ కమిషనర్ "శ్రీ డి. పార్థసారథి" అని గమనించగలవు.

అమ్మకము

L.P 1210 బండిలారీలు 1971-72 మోడలు మంచి కండిషనులో అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. బ్రోకరుతో పనిలేదు. ఫోన్ 74460 లేక 77769 సంప్రదించగలరు.

మెషినరీ

"హెడ్" ఎక్స్‌పోర్టు క్వాలిటీ (పంటింగ్) కటింగ్, ఎంబ్రాయిడరింగ్, ఎర్రగేటింగ్, బాల్ ప్రెస్, ఫ్రూప్ ప్రెస్ కొనండి. వందల కొలది మిషనరీ రెడీగా అతిచౌకగా వేలకొలది మిషన్లు దక్షిణ భారతంలోనే చేయబడునవి. 3 సంవత్సరాల గ్యారంటీ, స్వల్పమైన ధరలు 28/N/10. పోస్టాఫీసు ఎదుట, మద్రాసు-1 లోని షోరూమ్ దర్శించండి. మీకు సంతృప్తి చెందితే, హెడ్ సర్టిఫికెట్ పెంచనే ఏర్పాటు చేయబడును.

"మురికి, వ్యాధుల నిర్మూలన యువజనోద్యమం"లో భాగంగా కర్నూలు మెడికల్ కాలేజీ విద్యార్థులు సల్కాపురం గ్రామంలో గ్రామీణులకు టీకాలు వేస్తున్నప్పటి ఫొటో

శ్రీకాకుళంజిల్లాలో తీవ్ర అనావృష్టి : మెట్టపైర్లకు నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఆగస్టు 5 — శ్రీకాకుళం జిల్లాలో గత కొద్దిరోజులుగా అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయి. కడచిన ఆరు సంవత్సరాలకన్నా ఈ ఎండాకాలపు పరిస్థితి దుర్భరంగా వున్నది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవలసి ఉన్నదని శ్రీకాకుళం జిల్లా కలెక్టరు శ్రీ టి. వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. గిరిజన కార్పొరేషన్ ద్వారా పరిహారం పనులు ప్రారంభించామని, కొత్తగూడెం, పార్వతీపురం, పట్టణాలలో మామిడి పండ్ల ఎగుమతి చేయాలని ఆయన ముఖ్యమంత్రికి సూచించారు.

ఏప్రిల్, మే మాసాలలో చెప్పుకోదగ్గంగా వర్షాలు పడ్డాయి. జూన్‌లో కాస్త మెరుగైన వర్షాలు కురిశాయి. అయితే జూలైలో పూర్తి పొడిదనాన్ని వాతావరణం దాగింది. ఈ కారణంగా చీపురుపల్లి, నరసన్నపేట, పాలకొండ, పోలాకి, ఇచ్ఛాపురం తాలూకాలలో విత్తనాలు వరిదం జరగలేదు. ఇవి ప్రధానంగా మెట్టప్రాంతాలు. ఇక్కడి మామూలుగా సాగులోనే 609681 ఎకరాలకు గాను, 409 206 ఎకరాలలో మాత్రమే విత్తనాలు పడ్డాయని వ్యవసాయశాఖ వారు పేర్కొన్నారు. మెట్టపంటలలో వేరుశనగ మాత్రమే పూర్తిగా వేయబడింది.

అయితే కరవు తనందున వేరుశనగ చీడ పట్టి గుర్రై, మాడిపోతున్నది.

జూలైలో పడిన వర్షాలతో రైతులు దారుపోయారు. అయితే జూలైలో ఏర్పడ్డ అనావృష్టివల్ల అధిక భాగం నారుమడ్లు ఎండిపోయాయి. ఇచ్ఛాపురం, పోలాకి, పాలకొండ, చీపురుపల్లి, నరసన్నపేట కొన్ని ప్రాంతాలలో ఇది ఎక్కువగా జరిగింది. జూలై నెలాఖరుకు తూర్పుప్రాంతంలో వాస్తవంగా 1 21,124 ఎకరాలలో నాట్లువేశారు. అయితే ఈ సంవత్సరం కేవలం 7050 ఎకరాలలో మాత్రం నాట్లు పడ్డాయి.

ఇరిగేషన్ కమతాలు వేటలోను పడలేదు. కొన్ని ప్రాంతాలలో సంబంధిత కూడా కనుకగానున్నది.

మాజీ శాసనసభ్యుని వివరణ

శ్రీకాకుళం, ఆగస్టు 5 — ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లా అంతటా అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయి. కడచిన ఆరు సంవత్సరాలకన్నా ఈ ఎండాకాలపు పరిస్థితి దుర్భరంగా వున్నది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవలసి ఉన్నదని, మిగతాచోట్ల వాడుకున్నట్లు ఎండిపోయాయి.

కూలీలకు చౌకడిపోల్లద్వారా నిత్యావసర వస్తువులు దొరకడంలేదు. హరిశ్చంద్రపురం, యోగానందపురం, కోటబొమ్మాళి సమితి ప్రాంతాలలో పరిస్థితి మరి దారుణంగా వున్నది.

ఈ పరిస్థితి దృష్ట్యా, వెంటనే ధర్నా నిరాకరణకు ఎత్తకాలు చేపట్టాలని, పంటదారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రాంతంలోని జిల్లాలో పరిస్థితి స్వయంగా పరిశీలించేందుకు ఉన్నతాధికారి సంఘాన్ని సంపాదించి మాజీ శాసనసభ్యుడు శ్రీ కింజరాపు కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

మహుచి వ్యాధి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఆగస్టు 5 — శ్రీకాకుళం జిల్లా ఎనిమిది సమితులలో 11 గ్రామాలలో మహుచి వ్యాధి కలిపించింది. ఇప్పటివరకు 31 కేసులు బయటపడ్డాయి. ఈ సంవత్సరం ఇప్పటికి ఈ వ్యాధికారణంగా ఐదుగురు మరణించారు.

బిహార్, ఒరిస్సాలనుంచి ఈ వ్యాధి ఇక్కడ వ్యాప్తి చెందినట్లు దీనిని అరికట్టేందుకు ఇతరరాష్ట్రాలనుంచి వచ్చే రైతులు, కుటుంబాలు తనిఖీచేయబడుతున్నట్లు జిల్లా ఆరోగ్యాధికారి డాక్టర్ ఎస్. గోపాలస్వామి తెలిపారు.

లాలో వ్యాధి అక్కడక్కడ పోకిందో తెలుసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. టీకాల కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నది.

కోదాడ కళాశాలకు కొత్త పాలకవర్గం ఎన్నిక

హుజూర్‌నగర్, ఆగస్టు 5 — నల్గొండ జిల్లా కోదాడ కె. ఆర్. ఆర్. కళాశాల పాలకవర్గానికి ఇటీవల ఈ కింది వారిని ఎన్నుకున్నారు:

పరస్త్రీ అక్కినేని వాసుదేవరావు అధ్యక్షులు. కంచర్ల వెంకటేశ్వరరావు, మణుకుల రోశమ్మ ఉపాధ్యక్షులు వీరవల్లి లక్ష్మీనారాయణరావు, కార్యదర్శి కొత్తమాసు సోమయ్య, సహాయ కార్యదర్శి, ఉమ్మడి వెంకటేశ్వరరావు, కోశాధికారి.

కర్నూలు వైద్య విద్యార్థుల సేవా కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 5 — కర్నూలు వైద్య కళాశాల విద్యార్థులు ఏడు గ్రామాలలో చేపట్టిన సేవా కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన ఉత్సవంలో జిల్లా సివిల్ సర్జన్ శ్రీ ఆర్. వి. కె. విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

దేశంలో 80 శాతంమంది విద్యార్థులు గ్రామాలలో నివసిస్తున్నారని, వీరి ప్రజలను వ్యాధులబారినుంచి వైద్య విద్యార్థులు కాపాడాలని ఆయన అన్నారు.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ డి. భాస్కరరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఇంతటితో ఆపక, ఈ గ్రామాలను వారు బాగుపరుచే కొలదీ ఎంతగానో అందరికంటే, వారి బాగోగులు చూడాలని కోరారు.

పథకం నిర్వాహకులు డాక్టర్ పి ఎ ఎ మూర్తి తొలుత స్వాగతం పలికారు. మొత్తం ఏడు గ్రామాలలో 2200 కేసులు విద్యార్థులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థుల అధ్యక్షులు శ్రీ సూర్యనారాయణ, ముకుందరెడ్డి, జ్యోతిప్రసాద్, శ్రీమతి పాప ప్రసంగించారు. రవిప్రసాద్ వందన సమర్పణ చేశారు.

కిర్నూలు జిల్లా ప్రయిమరీ బ్యాంకుల పూనిక

కర్నూలు జిల్లా భూమితనఖా బ్యాంకు క్రింద వున్న వివిధ గ్రామీణ బ్యాంకులు ముఖ్యమంత్రిని కలుసుకుని, బ్యాంకు వ్యవహారాలపై పాంపు రూపొందించి పంపించేందుకు నిర్ణయించుకున్నాయి.

ఎనిమిదిమందికి కర్నూలు జిల్లా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. చిన్నారెడ్డి నాయకత్వం వహిస్తారు.

జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల కమిటీ భూమితనఖా బ్యాంకు నిధి అక్షిత రూపాయల ఋణంగా ఇచ్చింది.

రోలుగుంట సొసైటీలో దొంగతనం

ఆస్తుల జప్తుకు సెంట్రల్ బ్యాంకుకి అనుమతి

నర్సీపట్నం, ఆగస్టు 5 — రోలుగుంట ఎల్. ఎం. కోఆపరేటివ్ సొసైటీలో 76,342 రూపాయల మేరకు జరిగిన దొంగతనం సందర్భంగా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, శ్రీ మర సత్యనారాయణ (అధ్యక్షుడు), శ్రీ మద్దు తన్నబాబు, శ్రీ మద్దు సత్యనారాయణ రోలుగుంట ఎల్. ఎం. సొసైటీపై కండిషనల్ అటాచ్‌మెంటుకు దాఖలుచేసింది.

కాకినాడ తాలూకా కోఆపరేటివ్ బదిలీ రిజిస్ట్రార్, పేర్ అధికారి, శ్రీ ముల్లి సత్యనారాయణ, శ్రీ మద్దు తన్నబాబు, శ్రీ మద్దు సత్యనారాయణ, ఎల్. ఎం. సొసైటీ అధ్యక్షులపై అటాచ్‌మెంటుకు ఆదేశించారు. వీరిచేతనే పేర్ అధికారి ప్రకటనపరచిన ఆస్తుల వేలం జరగుతుందని పరిశీలిస్తున్నట్లు సంఘాయితీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి తెలియజేశారు.

హుజూరాబాద్ తాలూకా స్వాతంత్ర్యయోధుల సదస్సు

హుజూరాబాద్, ఆగస్టు 5 — కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా స్వాతంత్ర్య యోధుల ప్రథమ సదస్సు ఇటీవల ఇక్కడి సరిగ్ ఎం. బి. భవనంలో జరిగింది. ఇలా సదస్సు అధ్యక్షులు శ్రీ బి. వెంకటరావు సదస్సు ప్రారంభించారు.

శ్రీ కొత్త రామరెడ్డి, శ్రీ బి. వెంకటయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యయోధులకు అన్ని వసతులను కల్పించవలసి వచ్చారు.

తాలూకా కార్యదర్శులుగా అధ్యక్షులుగా శ్రీ డి. వెంకటరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. కృష్ణారెడ్డి, కార్యదర్శులుగా శ్రీ బి. వెంకటయ్య, శ్రీ ఇస్మాయిల్ ఎన్నికయారు.

మిర్యాలగూడలో "స్పందన సాహితి" స్థాపన

మిర్యాలగూడ, ఆగస్టు 5 — స్థానిక శ్రీవిద్యాస్ వీక్లీ స్కూలులో "స్పందన సాహితి" అనే సాహితి, సాంస్కృతిక సంస్థను ఇటీవల ప్రముఖ రచయిత డాక్టర్ కొమ్మూరి వెంకటగోపాలరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కె. రామ్ స్వాగతం పలికారు.

సంస్థ విద్యాధికులు శ్రీయుతులు కె. కామేశ్, పి. మదిర్సన్, చిన్నూరి నాగరాజు, టి. కె. శేషు ప్రభృతి కథాసంకలనం "పాంకలాజ్ కొత్త పాళీలు" పుస్తకాన్ని శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ ఆవిష్కరించారు.

బి. డి. ఓ. శ్రీ కిన్నెర వాయిస్ కవితాసంకలనం "సత్యంశివం సుందరం" గ్రంథాన్ని శ్రీ ఇందిగంటి శ్రీకాంతశర్మ ఆవిష్కరించారు.

మహబూబ్‌నగరం యువసాహితి" కథా సంకలనం "ముళ్ళగులాబి" గ్రంథాన్ని శ్రీ డి. వెంకటరావయ్య ఆవిష్కరించారు.

ప్రముఖ రచయిత్రి శ్రీమతి వరిమళా భోమిశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

సంఘాయితీ సమితి ప్రెసిడెంటు శ్రీ వనగాల మూసవరెడ్డి కార్యక్రమానికి అధ్యక్షతవహించారు. డాక్టరు రాయన్న కవి వందనాలను ప్రారంభించారు.

హెచ్ ఎలక్ట్రికల్స్‌లో ఉద్యోగాలు

సంగారెడ్డి తాలూకా కమ్యూనిస్టుపార్టి మహాసభ విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 5 — సంగారెడ్డి తాలూకా కమ్యూనిస్టుపార్టి ఆధ్వర్యంలో మహాసభ గత వారంలో మెదక్ జిల్లా నందికండి గ్రామంలో జరిగింది.

పార్టి నాయకులు శ్రీ కె. ఎల్. హెచ్ దివరలో మాట్లాడుతూ పేదలకు సంబంధించినవేవో జరిగేటప్పుడు అన్నివెన్నులను పరిశీలించారు.

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. నారాయణరెడ్డి మాట్లాడుతూ హరిజనులకు స్థానిక భూస్వాములు, అధికారులు అమలుపరిచిన ఎత్తివేయాలని అడిగారు.

బిహెచ్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో ఉద్యోగాలలో చేర్చుకొనుటలో మెదక్ జిల్లా ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ సభ ఎన్నో తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

విద్యార్థులలో అశాంతి

సంఘాలు కారణం కాదని రాష్ట్ర కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5 — ఉస్మానియా విద్యార్థుల పరిస్థితి క్షీణించిందని ముఖ్యమంత్రి ఇటీవల చేసిన ప్రకటనపట్ల విచారం వ్యక్తంచేస్తూ అఖిల భారత విద్యార్థుల సమాఖ్య రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ మీడియాకు ఒక ప్రకటన చేశారు.

విద్యార్థులలో ప్రబలుతున్న అశాంతికి కారణాలు విద్యార్థి సంఘాలు ఎంత మాత్రం కావని ఆయన అన్నారు.

ముధోల్ తాలూకాకు మున్సిఫ్ కోరు

వరంగల్లు జిల్లా కలెక్టరుకు సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

ముధోల్, ఆగస్టు 5 — ముధోల్ సంఘాయితీ సమితిలోని మూడు సహకార సంఘాలు వ్యవసాయ పరికరాలను వరంగల్లు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. వాలాడ్ ఇటీవల సందర్శించారు. వాటి పని విధానంపట్ల ఆయన అసంతృప్తి వ్యక్తంచేసి సలహాలను, క్షేత్ర కార్యదర్శికి తగిన మార్గదర్శకాలు ఇచ్చారు.

ఈ సమావేశం సందర్భంలో పలువురు కలెక్టరును కలుసుకుని ఎదురవుతున్న సమస్యలు చెప్పారు. నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, నాణ్యమైన ఎరువులు సరఫరా చేయాలని కోరారు. ఈ సమస్యలను పరిశీలించి కలెక్టరు కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

అంతకుముందు కలెక్టరు జిల్లా అధికారులతోను ఎరువులు సాగరం, ఉద్యోగుల సమస్యలతోను ముధోల్ తరలివచ్చారు.

ముధోల్ తాలూకాకు మున్సిఫ్ కోర్టును, పశు రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సమితి అధ్యక్షులు కోరారు.

ఐదుగురికి "కళాప్రపూర్ణ"

ఆంధ్ర యూనివర్శిటిచే ప్రదానం

విశాఖపట్నం, ఆగస్టు 5 — వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వారికి మొన్న ఇక్కడి ఆంధ్ర విశ్వవిద్యాలయం స్వాతంత్ర్యోత్సవంలో గౌరవ డాక్టరేటులు, డిగ్రీలు ప్రదానం జరిగింది.

కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధార్, గ్రామీణ విద్యుదీకరణ పథకపు అధ్యక్షుడు శ్రీ జ్వాలా పెంకటప్పయ్య, సోవియట్ హెరాల్డ్ సంపాదకుడు శ్రీ ఎం. చలపతిరావు గౌరవ డాక్టరేట్ పొందిన వారిలో వున్నారు. వీరికి పాలాత్మంలో డాక్టరేట్ ఇచ్చారు. వైస్రాయ్ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ వి. డి. వాగీచౌదురికి గౌరవ డాక్టరేట్ యిచ్చారు.

కరాచీ వంగీత విద్యాలయము పద్మశ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణకు, పంచ్యాపకులు శ్రీ కె. వి. ఎస్. అప్పారావు, కవి శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, సాహితీ వేత్త శ్రీ కొత్త సత్యనారాయణ చౌదరి, కవి శ్రీ ఏ. టి. జ్ఞానానందకవి—వీరికి "కళాప్రపూర్ణ" గౌరవపట్టాలు యిచ్చారు.

శ్రీ ఎం. తులసీరావుకు ఆయన పేరిట డాక్టరేట్ యివ్వబడింది.

మొత్తంమీద 9264 మందికి వివిధ పట్టభద్రులకు డిగ్రీలు యిచ్చారు. వీరిలో 556 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు.

స్వాతంత్ర్యోత్సవ భవనానికి "లీకేజి"

విశాఖపట్నం, ఆగస్టు 5 — సుమారు 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం స్వాతంత్ర్యోత్సవ భవనంలో నిన్న వర్షపునీరు కారడంతో ఉత్సవం జరపవలసి వచ్చింది.

సమీపంలోనే వున్న చిన్న భవనంలోకి స్వాతంత్ర్యోత్సవాన్ని అకస్మాత్తుగా మార్చారు.

ఉత్సవానికి వచ్చిన వందలాది అహ్వానితులకు "క్షమించండి. వర్షం లేదు" అనే బోర్డు ఎదురుగా కనిపించింది.

ఉపాధ్యక్షులు శ్రీ ఎల్. జాలయ్య ఇందుకు కారణాలను చెప్పుకుంటూ, "పాంకేతిక లోపం"వల్ల ఈ ఇబ్బంది ఏర్పడిందని పేర్కొన్నారు.

విశాఖ అభివృద్ధికి వెంటనే ఐదు కోట్లు

మంజూరుకు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

విశాఖపట్నం, ఆగస్టు 5 — జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటున్న దృష్ట్యా, విశాఖపట్టణాన్ని వ్యవసాయ, పరిశ్రమల అభివృద్ధి చేయడానికి కేంద్రం వెంటనే ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధార్‌కు పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. సూర్యారావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సూర్యారావు కేంద్ర మంత్రికి ఒక వినతిపత్రం సమర్పిస్తూ, పట్టణంలోని కేంద్ర ప్రభుత్వానికి ఎలా 100 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తున్నదని పేర్కొన్నారు.

విశాఖ పట్టణం బృహత్తర పథకం అమలుకు అంతర్జాతీయ అభివృద్ధి నిధులను ఐదుకోట్లు సేకరించాలని కూడా ఆయన శ్రీ ధార్‌ను కోరారు.

ముంబాయి, పరిహద్దులలోని కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై పరిపాలన సంఘాలు పన్ను విధించేందుకు వీలుకల్పించే బిలును సత్వరమే తీసుకోవాలని ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

సహకార గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల సంఘం

హైదరాబాదు, ఆగస్టు 5 — సహకార గృహనిర్మాణ సంస్థ పరిధిలో తరగతి ఉద్యోగుల సంఘ ఏర్పాటుకు అధ్యక్షులుగా శ్రీ షేక్ మహబూబ్ కార్యదర్శిగా శ్రీ ఎ. ఎల్. రాములు ఎన్నికయ్యారు. ఈ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

నెల్లూరులో లారీ రవాణా సంస్థపై అధికారుల దాడి

38 బస్తాల బియ్యం స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 5 — ఇక్కడి ఒక ప్రముఖ లారీ రవాణా సంస్థద్వారా మద్రాసుకు బియ్యం దొంగ రవాణా జరుగుతున్న సమాచారం తెలిసి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. ఎస్. రాజయ్య, సివిల్ సప్లయిస్ (విజిలెన్స్ విభాగం) శ్రీ జనార్దన్ రెడ్డి తమ సిబ్బందితో అకస్మాత్తుగా దాడి చేశారు.

రవాణా నిమిత్తం వుంచిన ఐదు వేలు విలువచేసే 38 బియ్యం బస్తాలను గిడ్డంగి నుంచి స్వాధీనం చేసుకున్నారు. బ్రోంచి మేనేజరు శ్రీ ఆర్. వి. సుబ్బారావును అరెస్టు చేశారు.

విద్యార్థుల సేవా కార్యక్రమం

ఇక్కడి దొడ్డ కొత్తమ్మ స్త్రీల కళాశాల విద్యార్థినులు పరిసర గ్రామాలలో సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. మొన్న యిక్కడ గ్రామ హరిజనవాడలో వాడుకనీరు వృద్ధి కార్యక్రమం అనంతరం జరిగింది.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎక్కడ అక్షరాస్యత పెరుగుతున్నది. గ్రామ సర్పంచ్ శ్రీ కె నరసయ్య, గ్రామీణులు విద్యార్థులకు తోడ్పడ్డారు. ఈ సందర్భంగా జరిగిన ఉత్సవంలో విద్యార్థులకు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఓంకార్ బహుమతులు పంచి పెట్టారు. అతిథులకు శ్రీ కళ్యాణారి సంతకాలు. సి. సుబ్బర్వాల్ స్వాగతం చెప్పారు.

తిరుపతి కొండలపై యోగశాస్త్ర పరిశోధన కేంద్రం

తిరుపతి, ఆగస్టు 5 — యోగశాస్త్ర పరిశోధన కేంద్రం ఏర్పాటుకు తిరుపతి కొండలలో ఎత్తయిన ప్రదేశాన్ని ఎన్నికచేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. షా, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మెర్కుపే, తిరుపతి దేవస్థానం చైర్మన్ శ్రీ అన్నారావు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రాజగోపాల రాజు తదితరులు ఇటీవల ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎన్నిక చేశారు.

వచ్చే వెంటనే ఈ కేంద్రం కొండపైన ప్రతిభావతి శ్రీమతి గాంధి చేయవలసినవని చదివిస్తున్నట్లు శ్రీ షా తెలియజేశారు.

మార్కాపురంలో ప్రజా నాట్యమండలి స్థాపన

మార్కాపురం, ఆగస్టు 5 — ఇటీవల పట్టణంలోని యువకులు, కళాభిమానులు సమావేశమై ప్రజా నాట్యమండలిని స్థాపించారు. శ్రీ కె. రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయనను సన్మానించారు. శ్రీ ఎం. ఏకాంతయ్యను కన్వీనరుగా వ్యవహరించారు.

సర్వశ్రీ ఎ. సుబ్రహ్మణ్యం, వెలుగూరి రామసుబ్బారావు, ఆటలేని వాగ్భూషణం తదితరులు ప్రసంగించారు.

అధ్యక్షులుగా శ్రీ తన్నేటంటి రామలింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. శేషగిరరావు, కార్యదర్శిగా, కోశాధికారిగా వీరాంజనేయులును ఎన్నుకున్నారు. కార్యదర్శి సహకారిగా శ్రీ కె. ప్రసాద్ వియు కులెనారు.

శ్రీ నూకల మృతికి వరంగల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం సిబ్బంది సంతాపం

వరంగల్, ఆగస్టు 5 — పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం సిబ్బంది ప్రిన్సిపాల్ శ్రీ సత్యనారాయణసింగ్ అధ్యక్షతన సమావేశమై శ్రీ నూకల రామచంద్రారెడ్డి మృతికి సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మృతివల్ల రాష్ట్రం, ముఖ్యంగా వరంగల్ జిల్లా గొప్ప దేశభక్తుని, స్వార్థ రహితుడైన నాయకుని కోల్పోయిందని వారు సంతాపం వెలిబుచ్చారు.

గంగరాజుమాడుగుల పంచాయతి సమితి కార్యాలయము

విశాఖ జిల్లా

టెండరు నోటీసు

ఈ దిగువ తెలియజేయబడిన మొక్కలు సరఫరా చేయుటకుగాను ఏలువేసిన కింద పేర్కొన్న తేదీ 17-8-74 న సాయంత్రము గం. 4.00 ల వరకు కొరబడుచున్నవి. టెండరు తెరవ అదేరోజు సాయంత్రము గం. 5.00 లకు గంగరాజుమాడుగుల పంచాయతి సమితి ఆఫీసులో తెలుపబడును. టెండరు షెడ్యూలు వివరములు మరియు ఇతర వివరములకుగాను రు. 10-10 ల మనియార్డరుద్వారా వి. నెగడుగారుచెల్లించి పంచాయతి సమితి కార్యాలయము ఎ.ఇ.చేయవేళల పొందవచ్చును. పై టెండరు అమోదించుటకుగాని తిరస్కరించుటకుగాని సర్వహక్కులు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు వారికి గలదు.

| క్రమ సంఖ్య | సరఫరా చేయవలసిన మొక్కల వివరములు | ఒక్కొక్క మొక్క ధర | | సరఫరా చేయవలసిన కాలము |

కేవలం నెలకు రూ. 10 ఎలా రూ. 414 అవుతాయో చూడండి...



అదే మరి స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ పథకం తమాషా!

మీరు నెలకు రూ. 10 చొప్పున 36 నెలలు ఆదా చేస్తే మీకు లభించేది రూ. 360 మాత్రమే. అయితే స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ పథకంలో అదే సొమ్ము రూ. 414 అవుతుంది!

ఈ పథకం మీరు చదువు తప్పకుండా ఆదా చేసేందుకు తోడ్పడుతుంది. అంతేగాక మీకు చక్రవడ్డీ కూడా లభిస్తుంది. మీరు ఆదా చేసే చిన్న చిన్న మొత్తాలు కాలక్రమేణ పెద్ద పెద్ద మొత్తాలుగా రూపొందుతాయి. దీనితోపాటు మీ యొక్క ఆదా చేసే అలవాటు ఆహార్యమైన భవిష్యత్తుకు సోపానమవుతుంది.

చేతి ఆదా చేయడం ప్రారంభించండి! దేశమంతటా 3000కు పైగా స్టేట్ బ్యాంక్ ఆఫీసులు గలవు. వీటిలో మీకు అనువుగా ఉండే ఏ ఆఫీసులోనైనా సరే ఒక ఖాతా తెరవి నెలకు రూ. 5, రూ. 10, రూ. 20...చొప్పున రూ. 1000 వరకూ 12, 24, 36, 48 లేక 60 నెలల పరిమితులుగల ఈ పథకంలో డబ్బు కూడ పెట్టండి!

మీకు లభించబోయే వడ్డీ వివరాలకు ఈ క్రింది పట్టికను చూడండి. దేశే మీకు దగ్గరలోగల స్టేట్ బ్యాంక్ ఆఫీసును సందర్శించండి. ఆదా చేయడంతోపాటు అధిక మొత్తాలను ఆర్జించండి!

రికరింగ్ డిపాజిట్—గడువు పూర్తయిన తర్వాత లభించే మొత్తాలు

నెలవారీ కాంట్రిబ్యూషన్ రూ.	12 నెలలు రూ.	24 నెలలు రూ.	36 నెలలు రూ.	48 నెలలు రూ.	60 నెలలు రూ.
5	63	130	207	289	378
10	125	261	414	577	757
15	188	391	620	866	1,135
20	250	521	827	1,155	1,513
25	313	652	1,034	1,444	1,891
30	376	782	1,241	1,732	2,270
35	438	912	1,447	2,021	2,648
40	501	1,043	1,654	2,310	3,026
45	564	1,173	1,861	2,599	3,404
50	626	1,304	2,068	2,887	3,783
60	751	1,564	2,481	3,465	4,539
70	877	1,825	2,895	4,042	5,296
80	1,002	2,086	3,308	4,620	6,052
90	1,127	2,346	3,722	5,197	6,809
100	1,252	2,607	4,135	5,775	7,565

స్టేట్ బ్యాంక్

AIYARS-S.463 TLREVS

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు. ప్రాజెక్టు విభాగము
శ్రీశైలం ప్రాజెక్టు. సివిలు వర్కులు

టెండరు నోటీసు నెం 4SE/74-75

1. ఈ దిగువ వివరించిన పనికొరకు సీలువేసిన టెండరు L.S. పారమాలో శ్రీశైలం ప్రాజెక్టు సివిలు వర్కులు. సూపరింటెండింగు ఇంజనీరు వారికి శ్రీశైలం ప్రాజెక్టు కాంప్లెక్సులో వారి కార్యాలయమునందు ది 5.10.74 పాయంత్రము 3.00 గంటల వరకు తీసుకొనబడును. ఆ తరువాత వచ్చిన టెండర్లు సాయంత్రము 3.30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరువారికి వారి కార్యాలయమునందు తెరవబడును.

వ. నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు పారము ఖరీదు	కంట్రాక్టు కాంట్రాక్టు మనీ
1.	శ్రీశైలం ఎలక్ట్రికల్ ప్రాజెక్టుపై పనిచేస్తున్నవారికి "పరిహారం" కార్యాలయము.	రూ. 1,00,000/-	రూ. 100/-	27 నెలలు

2. టెండరు పారముల ఖరీదు ఒక పర్యాయము, చెల్లించిన పైదన పట్టి పరిస్థితి లోపు వాపసు చేయబడదు.

3. టెండరు పారముల కొరకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరు. శ్రీశైలం ప్రాజెక్టు సివిలు వర్కులు వారి పేర శ్రీశైలం కేంద్రమునకు తపాలా ద్వారా ఆంధ్రప్రదేశ్ అను రిజిస్టరు మూలకు పంపుకొనవలెను. టెండరు పారముల ఖరీదు శ్రీశైలం ప్రాజెక్టులోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మీద "Pay and Accounts officer" శ్రీశైలం ప్రాజెక్టు వారి పేరుగా చెల్లించవలెను. డ్రాఫ్టు రూపంలోనే పంపవలయును.

4. టెండరు పారములకు దరఖాస్తులు తేది 12-9-1974 లోగా పంపుకొనవలయును.

5. టెండరు పారములు ఆఫీసు పనివేళలు కాలములో 16-9-74 నుండి 1-10-74 వరకు ఇవ్వబడును. కోరినచోట పోస్టులో కూడ పంపబడును. పోస్టులో పంపగోరినవారు మూడు రూపాయలు తపాలా బిళ్ళలు పోస్టేజి అదనపు మొత్తము పంపవలయును.

6. పై సుదీర్ఘంగా వివరించిన పనికొరకు మొదటి తరగతి అనగా 1 St క్లాసు కంట్రాక్టరుగా రిజిస్టరు అయినవారు మాత్రమే రిజిస్ట్రేషను ఆర్డరు జతపరచి దరఖాస్తులు పంపుకొనవలయును.

గమనిక: 1. శ్రీశైలం ప్రాజెక్టు, చీఫ్ ఇంజనీరు వారివద్ద రూ. 50,000/- వంతున దరావత్తు కలిగియుండి పనిచేయుచున్నట్లు పూర్తిచేసిన కంట్రాక్టర్లు పై దరావత్తు క్రింద రూ. 75,000/- చెల్లించుటకు అనుమతి ఇవ్వబడినది.

2. పని నిర్వహించిన కంట్రాక్టరు చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్టు) వారివద్ద నిలకడ దరావత్తు అవసరమైతే రూ. 2,46,700/-లకు బ్యాంకు గ్యారంటీ కాందు చూపవలయును.

3. నిర్వహించిన కంట్రాక్టరు చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్టు) వారివద్ద నిలకడ దరావత్తు లెవెనెలల రూ. 2,74,330/-లకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వవలయును.

కె. వీరాస్వామి.
సూపరింటెండింగు ఇంజనీరు,
శ్రీశైలం ప్రాజెక్టు. సివిలు వర్కులు.

శ్రీశైలం డామ్ సైట్
తేది 27-7-1974

ఆంధ్ర యూనివర్శిటీ బి. ఇ. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 5— 1974 జులైలో జరిగిన బి. ఇ. II (ఇంటిగ్రేటెడ్) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు పరీక్షలో దిగువ రిజిస్టరు నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్టు ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటించారు.

డిస్టింక్షన్‌తో పాస్‌కాస్: 445 549

పాస్‌కాస్: 497 501 03 04 05 07 08 09 16 23 24 28 30 32 34 37 39 41 43 45 51.

సెకండ్‌కాస్: 498 99 527 36 48

పూర్వపరీక్ష: 500 02 06 38 40 42 44 47

థీరీ

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్: 517 22 26 33 50 52

పవర్ సెంట్రల్ స్టేషన్: 512 14 15 17 22 26 50.

ఎలక్ట్రికల్ ఎనర్జీ సేవన్: 517 22 26 50

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్ II: 517 22 26 33

ఎలెక్ట్రికల్ మెషినరీ II: 512 33 50 52.

ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ II: 517 22 26 33 50 52.

ఇన్‌స్ట్రుమెంటేషన్: 517 22 26.

ఎలెక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ మెటీరియల్స్ II: 512 14 17 22 26 33 50.

ప్రాక్టికల్స్

ఎలెక్ట్రికల్ మెషినరీ: 517 22 26 33 50 52.

ప్రాక్టికల్ వైవా-వోస్: 517 22 26 33 50 52

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు: 493 04 510 13 53-ఎ.

క్రిందటి మే జూన్ మాసాలలో జరిగిన మరికొన్ని పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు ఇవి:

I ఎం. బి. బి. ఎస్. - పార్ట్ I

పూర్వపరీక్ష: లేదు

ఇంగ్లీషు: 1666 67 68 69

పేపర్స్ 1660 70

కెమిస్ట్రీ: లేదు

ఫిజికల్ కెమిస్ట్రీ: 1663 మాత్రమే

నాన్‌మెడికల్ సైన్స్: 1664 మాత్రమే

1664-ఎ ఈ నెంబరుగల అభ్యర్థి పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

ఆప్షనల్ మాలజీలో డిప్లమా పరీక్ష

పార్ట్-1 లేదు

పార్ట్-II: 176 78 79 218 19 20 21

ఎం. ఎస్‌సి. (టెక్) మెటీయరాలజీ, ఓషనోగ్రఫీ

పార్టు II

రెండవ సంవత్సరం

ఉత్తీర్ణులు: 1001 మాత్రమే

పార్ట్ I-I-ఫైనల్ (పార్ట్స్ II, III)

డిస్టింక్షన్‌తో పాస్ కాస్: 1010 మాత్రమే

పాస్ క్లాస్: 1002 04 03 07 08 11 12.

సెకండ్ కాస్: 1009 మాత్రమే.

ఈ దిగువ నెంబరు గల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

ఎం. ఎస్. ఆప్షనల్ మాలజీ

పార్ట్ I-131 మాత్రమే

పార్ట్ III-1-9 10 35 36

ఎం. ఎస్. ఓటోరినోలారిన్‌గాలజీ

పార్ట్ II-లేదు.

కాశ్మీర్ చర్చల పర్యవసానం

అసెంబ్లీకి వివేదిస్తామని షాసీం హామీ

శ్రీనగరి, ఆగస్టు 5— షేక్ అబ్దుల్లాకు న్యూఢిల్లీకి మధ్య కాశ్మీరు సమస్య ప్రస్తుతం జరుగుతున్న సంభాషణల పరీక్షాన్ని ఆమోదించి మిత్రం జమ్మూ-కాశ్మీరు అసెంబ్లీముందు పెట్టగలరని తెలియవచ్చింది.

ముఖ్యమంత్రి పదవ్యాదీ మీరీ షాసీం మొన్న పాయంత్రం ఇక్కడ పార్టీ లెజిస్లేటివ్ సమావేశంలో జరగనుంటే ప్రకటించే సమయంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

రాష్ట్ర పరిపాలకి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ పరిద్దీన్ అలీ అహ్మద్‌కు మద్దతు చేస్తున్న సందర్భంలో ఈ సమావేశం ఏర్పాటైంది.

రహస్యంగా జరిగిన ఈ సమావేశంలో శ్రీ షాసీం మాట్లాడుతూ, ప్రస్తుత కర్తవ్యపర పర్యవసానం ఎన్నికకి విస్తృతమైనప్పటికీ దాన్ని పార్టీ ముందు కూడా పెట్టి, ఆమోదాన్ని పొందగలమని భావించారు.

కేంద్ర నాయకత్వంతో షేక్, ఆయన ప్రతినిధి ప్రస్తుతం జరుపుతున్న చర్చలు దేశంలో సంప్రదాయం లేని అన్నిటికీ మధ్య సమన్వయం చేసి వాటిని పటిష్టం కావించడానికి అవసరమైన్న విస్తృత పాత్రలో భాగమవుతుందని ఆయన పేర్కొన్నారు.

దేశంలో మరి, అభివృద్ధి నిరోధకుల కుట్రలు కుట్రలు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యావసరమని ఆయన వివరించారు.

లక్ష్యసాధనకు దీక్షతో కృషి

యువకులకు కేంద్ర మంత్రి శ్రీ ధార్ దాద్భోధ

హైదరాబాద్, ఆగస్టు 5— తమ అవ్యక్త మనస్సుతో స్వచ్ఛంగా అవగాహన చేసుకుని, ఆ లక్ష్యసాధనకు దీక్షతో కృషిచేయాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. పి. ధార్ విన్న యువకులకు సలహా ఇచ్చారు. దేశంలో ఏమి జరుగుతున్నదో యువకులు తెలుసుకుని వుండాలన్నారు.

ఇక్కడి యూత్ కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. యువకులు స్వాతంత్ర్యానికి తేలికగా లభించిపోతారని, ప్రజాదర్శన అని చెప్పి దానిలో కొట్టుకుపోకూడదని ఆయన అన్నారు.

బీహార్‌లోనూ, ఇతరచోట్ల ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన విషయం ప్రస్తావించి, దారిలేని ప్రజాస్వామ్యం పాటించిన విజయాన్ని తలచేయి పమ్ముచేయి దారికి పాల్పడకుండా, అభివృద్ధి నిరోధకులు ఓడిపోయారని ఆయన చెప్పారు. వారి పని మనుష్యులనుంచి ప్రజలదృష్టి మరల్చాలని చాలా మార్గాలు దొరుకుతాయి. ఈ దొడ్డాల్లన్నిటినీ కోరాలని యువకులు ఈ దుష్టశక్తుల్ని అర్థం చేసుకోవాలని ఆయన చెప్పారు. "అభివృద్ధి నిరోధకులకు, అభివృద్ధి నిరోధకులకు మధ్య జరుగుతున్న పోరాటంలో అభివృద్ధి కోరుకులు విజయం పొందడం భాయమే" అని ఆయన వాక్కిచ్చారు.

దేశం నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో వున్నదని, ఇందుకు దారి పెడగుదల, ఆర్థిక పొదుపులు లేకపోవడం కారణమని శ్రీ ధార్ తెలియజేశారు. కేంద్రం యిటీవల తీసుకున్న ప్రత్యేక వ్యతిరేక చర్యలను వివరించారు.

కరువుపరిస్థితిపై ఇటీవల జరిగిన ఆలోచన విషయం ప్రస్తావించి, కార్మిక వర్గాన్ని మాత్రమే త్యాగం చేయమని కోరడంలేదని, అదనపు భారాన్ని అందరికీ సమానంగా పంచిపెట్టాలని ప్రభుత్వం కోరుకున్నదని, అందులకే ఇటీవల వారిని కూడా విడిచిపెట్టకూడదని ఆయన చెప్పారు.

ఆస్తి కలిగినవారు, పారిశ్రామికవేత్తల కంటె ఆర్థిక సుస్థిరం కార్మికవర్గానికి, వాస్తవ జరగకి ఎక్కువ అవసరమని శ్రీ ధార్ పేర్కొన్నారు.

ఈ విషయాలను అర్థంచేసుకుని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వివరించాలని శ్రీ ధార్ యువకులను కోరారు. కొన్ని జిల్లాలకు శీఘ్రకావడ్డరు అయిన యువకులను పంపిస్తేగారు.

మద్రాసు బయలుదేరి వెళ్ళబోయేముందు విలేకరులతో మాట్లాడుతూ అధిక వసూలుతో ఆగాడువసూలు ప్రాజెక్టు పూర్తి చేయవలసిన అవసరాన్ని పూర్తిగా గుర్తించి దానిని కేంద్ర మంత్రి చవ్వాణ్ శ్రీ ధార్ రెండవ తేదీన వాగాడువసూలు ప్రాజెక్టును సందర్శించారు.

విచ్ఛిన్న ధోరణుల వ్యతిరేక ప్రచారం

పెద్దఎత్తున కొనసాగించాలని రాష్ట్ర సమాచార శాఖ మంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5— దేశంలో వివిధ విచ్ఛిన్నకర ధోరణులను ఎదుర్కొనడానికి అన్ని రాష్ట్రాల ప్రచారం కొనసాగించాలని రాష్ట్ర సమాచార శాఖ మంత్రులు నిర్ణయించారు.

రాష్ట్ర సమాచార శాఖ మంత్రుల సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది. అరాజకం, దౌర్జన్యాలకు పాల్పడే శక్తులను ప్రతిఘటించడానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి, ప్రస్తుత ఇబ్బందులను అధిగమించడానికి దేశానికి గల శక్తిని గురించి ప్రజల్ని జాగృతం చేయడం తులను చేపట్టడానికి ఎన్నిక చేసిన ప్రచార పద్ధతులను ప్రాధాన్యత యివ్వాలని కూడా వారు అంగీకరించారు.

కేంద్ర సమాచార శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. కె. గుప్తాజీ తమ ముగింపు ప్రసంగంలో సమాంతరంగా, డూప్లికేట్ కార్యక్రమాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలను సమన్వయపరిచుకోవాలని సూచించారు.

వార్తా ఎత్తివేయడం, అమ్మకాలగాని లేక ప్రాంతీయ అవసరాలకు గొడవ వార్తా ఎత్తివేతను తగ్గించుకోవాలని శ్రీ గుప్తాజీ చెప్పారు. దృశ్య ప్రచారాలకు పట్టు శ్రద్ధ వహించాలని సమావేశం నిర్ణయించారు.

తమిళనాడు ప్రభుత్వం ఈ సంవత్సరం రాష్ట్రంలోని సందర్శించిన ఉన్నత పాఠశాలలో ఉద్యోగాలు ప్రారంభించడాన్ని మంజూరు చేసినట్లు మద్రాసు వార్త

విపణివీధి

విజయవాడ, ఆగస్టు 5—

మిరపకాయలు క్వింటాల్	170.00
దనియాలు	192.00
పసుపు	177.00
శనగలు	230.00
కందులు	222.00
కొబ్బరినూనె డబ్బా	195.00
వేరుశనగ నూనె	890.00
మద్రాసులో	712.00
వేరుశనగ పప్పు	373.33
పువ్వులనూనె (ఎదికిలోలు)	92.00

కొబ్బరి కాయలు

పెద్ద కాయలు వెయ్యి	900.00
సిండుకాయలు	820.00
కొత్తకాయలు	700.00

పెండి

కిలో	1 100.00
పచ్చి గ్రాములు	11.10
బొంబాయిలో పెండి	1 162.00
కలకత్తాలో పెండి	1 120.00
మద్రాసులో కిలో	1 180.00
" పచ్చి గ్రాములు	11.90

బంగారం

మూసా తులం	575.00
పావరిన్	420.00
బొంబాయిలో పాండర్	510.00
" ఫైన్	510.00
" పావరిన్	425.00
మద్రాసులో పావరిన్	420.00

వెండి

ఒకటవరకం	135.00
మూడవరకం	120.00

కుంకుమ్మ

ఒకటవరకం	230.00
రెండవరకం	210.00

చింతపండు

ఒకటవరకం	510.00
మూడవరకం	310.00

చక్కెర

మద్రాసులో	415.00

పప్పులు

కందిపప్పు	310.00
శనగపప్పు	295.00
పెసరపప్పు	238.00
బాయిమి పప్పు	242.00
మద్రాసు (80 కిలోలు)	205.00
రవ్వ "	280.00

మిర్చి

దేశవాళి	620.00
బుడ్డుపేట	650.00

యు. పి. లో ఒకరి మృతి

లక్నో, ఆగస్టు 5— ఉత్తర ప్రదేశ్‌లో వరదలవల్ల ఇప్పటికి ఒకరు చనిపోయారు. ఇటీవల 56 ఎకరాలకు పైగా పంటకోత పడింది.

అఖిల భారత వాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతిని గెలుచుకుంటారు

సహాయమునకు 72 మీ రంగులవమూనా

23	22	27
28	24	20
21	26	25

మొదటి బహుమతి: ఒక రాజదూత్ మోటారు సైకిల్ లేదా టెలివిజన్ పెట్టె. 2వ బహుమతి: ఒక పేపురికారు లేక ఆటోమేటిక్ కెమెరా 3వ బహుమతి: (100) టొయోటా జపాన్ మోటారు 3 బ్యాండ్ ఆల్‌వేవ్‌లు ప్రాయిస్తారు ధర: రు. 275/-లో నగం ధర. ప్రతి కుటుంబమునకు జీవితకాలపు ఆదాయం

ప్రమోటర్ల తీర్పుదారు తీర్పుదారు అయినవారు.

24 (ఇరవైనాలుగు) మంది 49 (నలభైతొమ్మిది) వరకుగల అంకెలను నిలువుగా, అడ్డంగా, అయిమూలగా, ఎటుబడినా మొత్తం 75 (డెబ్బదిఐదు) వచ్చునట్లు ఒకటి లేదా ఒకటికంటే ఎక్కువ అంకెలు ఉపయోగించి పై బొమ్మలో పూరించాలి. ఎంట్రీలకు వాడిన కాగితము ఉపయోగించాలి. బహుమతి గెలుచుకొన్నవారు బహుమతికి సంబంధించిన పోస్టేజి. బ్యాకింగ్ ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. ఫలితములు కోరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ 30-8-74 ఫలితం తేదీ 31-8-74

Director-WELFARE AGENCIES(AJV-75) P.O. Box No. 1358 Delhi-6

శ్రీకాశవాణి

బుధవారం, ఆగస్టు 7

విజయవాడ

ఉ॥ 7.15 ఎ. సత్యనారాయణ: దోలు. 7.30 వార్తాపాఠ్యాలు. మ॥ 12.05 పద్మశ్రీ ఎలి లక్ష్మీ రవిహారతి 1.20 చిత్రగీతం సాయి 1.30 సంగీతమాలిక 2.10 కల్పలత సాయి 6.30 మధురవాణి. 7.15 వస్త్రాలలో ఎకువ తక్కువ: డా॥ పి. ఎస్. రంగారావుతో సం॥ 7.45 వారావాహిని 8.00 యువవాణి 8.35 పాట మెంటలి పేరు. 9.15 అంగంలో షి

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7.45 ఎ. త్రిపురసుందరి. 8.20 పేక్ హంప్రీస్ రాహుల్: కాసెట్. మ॥ 11.45 లక్ష్యసంధి ప్రాడ్రామా: సంధ్య వెణు॥ కె అప్పారావు. 1.10 చిత్రగీతం. సా॥ 7.15 అల్పాహార భాషిక ఎదార్థాలు: నిర్వహణ—వక్కలగడ్డ ఎ. వి. సుబ్బారావు. 8.30 మీకుకోరిన గీతం. 9.15 రసతరంగిణి—సంగీత సంచికా కార్యక్రమం. 9.45 పస్తు పోటీలు: రాధ: వీణ.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.05 కల్పనా కరోవ్కర్: సితార్. 7.30 పిల్లలు. 7.50 విశ్వవిద్యాలయం విద్యార్థులు. 8.10 ప్రసరయ. బి ఉష. 8.25 చిత్రగీతం మ॥ 2.50 ఆలీ అక్బర్ ఖాన్: సరోద్. సా॥ 5.30 రేణుకా కలే. 5.45 పిల్లలకు. 7.20 చిత్రగీతం. 9.00 కర్నాటకం

మద్రాస్ — ఎ

ఉ॥ 6.35 చెంబై వైద్యనాథభాగవతార్. 7.25 జి. పద్మహరి. తిరుచ్చి శ్రీనివాస్ టి. కె. శ. 8.00 అం. వేదవల్లి మ॥ 12.02 ఎన్. సి. సుందరి: మొలిని. 12.60 నెదునూరి కృష్ణమూర్తి. కమలా సోలాపత. 1.50 బ్యాషలా వెంకటేశ్వరన్. సా॥ 5.10 పిలా రామస్వామి: వీణ. 9.45 పిల్లల్ట్యూపిలు.

మద్రాస్ — బి

ఉ॥ 7.45 అంబత్తి పుంజపాల వెంకటేశ్వరరావు. సా॥ 4.15 అలంకరమిశ్రి 6.00 పాశ్చాత్య సంగీతం 6.30 జటకి 9.15 ప్రాటల్ జి. 9.30 హిందీ సంగీతం. 10.00 పాశ్చాత్య సంగీతం.

ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

హైదరాబాద్ — 500004

టెండరు నోటీసు

హైదరాబాద్, విజయవాడ మరియు విగ్రహవిద్యుత్ రైల్వే సిస్టమ్/సాక్షి యాదులమంది పనిని సర్. విజయవాడ కడప, విశాఖపట్నం పనులలో మరియు హామర్లకోటలలోనున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నెలకొల్పబడిన కార్పొరేషను యొక్క రా మెటీరియల్ డిపో వింగ్ నెంబర్లకు మరియు మోలా అరి. కాకినాడ, ఒంగోలు మరియు రేణిగుంట లేక తిరుపతిలో కొత్తగా నిర్మించబడిన రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్లకు కోక్, కోల్, పిగ్ ఐరన్, స్క్రాప్ గిల్, డిమ్, ఛార్జ్ ఛార్జస్ స్టీలుకు రాడ్స్ షీట్ ప్లేట్స్ వగైరాలాంటి బరువు మరియు సీల్ మెటీరియల్స్ పెద్ద మొత్తములలో సరఫరా చేయడానికుగాను టెండర్లు పోలు అహ్వానిస్తున్నది. కంట్రాక్టర్లు, సీల్ డీలర్స్ వగైరాలనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ఈ మెటీరియల్స్‌లో ఎక్కువ భాగము పెద్ద మొత్తములలో హైదరాబాద్ మరియు విజయవాడలనుండి సరఫరా చేయవలసి వుంటుంది. సరఫరా చేయవలసిన మెటీరియల్స్ యొక్క నమూనా మీ తమకు వివరములతోనూ టెండరు నిబంధనలు పారములు వగైరా టెండర్ డాక్యుమెంట్లలో లభించును. టెండరుకు మంజూరుకొరకు రు. 10/-లు (పది రూపాయలు మాత్రము) చెల్లించి, ప్రాతమూలక అన్యదేశపై కార్పొరేషన్ యొక్క హెడ్ ఆఫీసునుండి లేదా సంబంధిత ఆఫీసర్ అనగా యం యస్ పి ఇండస్ట్రియల్ ఎస్టేట్, పద్మనగర్, విజయవాడ, కడప, విశాఖపట్నం, వరంగల్ మరియు రామకోటి నుండి 19-8-1974 వరకు కార్యాలయము పనిచేయు ఎర్రజానే వా పొందవచ్చును. టెండరు ఫీజు వాపసు యివ్వబడదు.

ప్రతి రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్‌కు ప్రత్యేక టెండరు డాక్యుమెంటు తయారు. ఒకటికంటే ఎక్కువ రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్లకు టెండరు పెట్టదలచుకొన్న టెండరుదారు అన్నింటికీ డాక్యుమెంట్లు పొందాలి

టెండరు హెడ్ ఆఫీసునకు 21-8-1974 తేది మధ్యాహ్నం గం 3.00 లోగా చేరునట్లు పంపాలి. టెండర్లు 21-8-1974 తేదీ సాయంత్రం గం 4.00 లకు దిగువ సంతకముదారునిచే లేదా వారిచే అధికారము పొందిన ఏ అధికారిచేనైనా అప్పటికి హాజరు అయిన టెండరుదార్లు లేదా వారి అధికారియుత ప్రతినిధుల సమక్షములో తెరవబడును.

సి. శ్రీనివాసశాస్త్రి,
మేనేజింగ్ డైరెక్టరు.
ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్.
5-10-174 పబ్లిక్ రోడ్, హైదరాబాద్-500004

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao.